1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 17 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 17 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 18 January 2026 PAGES : 8 PRICE : 3/-

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 17)

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుంది. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుంది. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉంది" అని సీఎం అన్నారు.

### బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలం: పవన్ కల్యాణ్

కాకినాడ: బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. "అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తు?న్నాం. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం" అని పవన్ అన్నారు.

## పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు.. జెండా ఊపిన ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 17)

భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది.వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.

ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు.. శంకుస్థాపన చేసిన చంద్రబాబు, పవన్




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 17)

కాకినాడలో ఏర్పాటు చేయనున్న అతి పెద్ద గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత.. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. గ్రీన్‌కో గ్రూప్‌నకు చెందిన ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటుచేసే ప్రాజెక్టు ద్వారా జర్మనీ, జపాన్, సింగపూర్‌కు గ్రీన్ అమ్మోనియా ఎగుమతి చేయనుంది. ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.18 వేల కోట్ల (2 బిలియన్ డాలర్ల) పెట్టుబడిని సంస్థ పెట్టనుంది. నిర్మాణ సమయంలో 8వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత లాజిస్టిక్స్, స్టోరేజి, పోర్టు సేవల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ ప్రతిపాదనల్లో పేర్కొంది. జర్మనీకి చెందిన యూనిపర్‌కు ఈ గ్రీన్ అమ్మోనియాను ఎగుమతి చేస్తారు. -మిగతా 2లో

## విమానాలకు అమెరికా హెచ్చరికలు.. మెక్సికోపై ట్రంప్ దాడి కోసమేనా?



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 17)

అమెరికా విమానయాన సంస్థలకు అగ్రరాజ్య ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరికలు జారీ చేసింది. మెక్సికో , సెంట్రల్ అమెరికా, పనామా సహా తూర్పు పసిఫిక్ మహా సముద్రంలోని కొన్ని ప్రాంతాల గగనతలం మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. సైనిక కార్యకలాపాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ముప్పు ఎదురయ్యే అవకాశం ఉందని ఎయిర్‌లైన్లను హెచ్చరించింది.ఈ మేరకు అమెరికా కు చెందిన అన్ని విమానయాన సంస్థలకు అడ్వైజరీ నోటీసు జారీ చేసింది. ఈ నోటీసు 60 రోజుల వరకు అమల్లో ఉంటుందని పేర్కొంది. "విమానం ఎంత ఎత్తులో ఉన్నా.. ల్యాండింగ్, టేకాఫ్ దశల్లో ఉన్నా సరే.. వాటికి ముప్పు ఎదురయ్యే ప్రమాదం ఉంది" అని ఎఫ్ఏఏ ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. సాధారణంగా సమీప ప్రాంతాల్లో యుద్ధం లేదా ఉద్రిక్త పరిస్థితులు ఉన్న సమయంలో ఇలాంటి నోటీసులు జారీ చేస్తుంటారు.ఇటీవల మెక్సికోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్షంగానే తీవ్ర హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. -మిగతా 2లో

## అమరావతిపై విషం చిమ్మేలా జగన్ మాట్లాడుతున్నారు: మంత్రి పార్థసారథి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 17)

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల వైకాపాకి గౌరవం లేదని మంత్రి పార్థసారథి అన్నారు. అమరావతిపై విషం చిమ్మేలా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైకాపా నాయకులకు ప్రజలు, రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలని సవాల్ చేశారు.మూడు రాజధానుల పేరుతో జగన్ ఐదేళ్లపాటు కాలయాపన చేసి, ఒక్క రాజధాని కూడా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిన తుగ్లక్ పాలనను ప్రజలు చూశారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురైన వైకాపాకి అమరావతి పాపమే శాపమై కేవలం 11 సీట్లకే పరిమితం అయిందని ఆక్షేపించారు. నది ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్ రెడ్డికి.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఒకప్పుడు సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు, ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్ది రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపనున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి రూ.వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతి పనుల్లో వేగం పెంచిందన్నారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు.


## రిపబ్లిక్ డే అలర్ట్..ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 17)

ఈ ఏడాది గణతంత్ర వేడుకలను లక్ష్యంగా చేసుకొని దిల్లీలో దాడులకు ఉగ్ర సంస్థలు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున దిల్లీ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లో దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి. -మిగతా 2లో

## ఆ పెన్సిల్ గీతలు ఎంత తప్పో నేటితరానికి తెలియాలి 'దేశ విభజన'పై సుధామూర్తి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 17)

దేశ చరిత్ర, ముఖ్యంగా దేశ విభజనకు దారితీసిన పరిస్థితులను నేటితరం పిల్లలు తప్పనిసరిగా అర్థం చేసుకోవాలని రాజ్యసభ ఎంపీ, ప్రముఖ రచయిత్రి సుధామూర్తి అన్నారు. -మిగతా 2లో

## పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన... దానికి కుల, రాజకీయ రంగు పులిమారు: మంత్రి కొల్లు రవీంద్ర




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 17)

హత్య రాజకీయాలు, కక్ష సాధింపులకు తమ కూటమి ప్రభుత్వం పూర్తిగా విరుద్ధమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన ఒక వ్యక్తిగత ఘటనను అడ్డం పెట్టుకుని, దానికి కుల, రాజకీయ రంగు పులిమి రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టించాలని వైసీపీ కుట్ర పన్నుతోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర -మిగతా 2లో

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది: నరేంద్ర మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 17)

బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం -మిగతా 2లో

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో పనిచేయుటకు దరఖాస్తులకు ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి సూచన మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ఒంగోలు నందు పనిచేయుటకు రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు 3, ఫ్రంట్ ఆఫీస్, కోఆర్డినేటర్ 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ 1 రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఓసి క్యాటగిరీకి రెండు ఎస్సీ కేటగిరి లోని గ్రూపు 1 ఒక ఉద్యోగం కేటాయించబడినయని వీటికి విద్యా అర్హతగా పదో తరగతి లేదా తత్సమానమైన పరీక్షలు ఉత్తీర్ణత పొంది ఉండాలని అదేవిధంగా ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ , డేటా ఎంట్రీ ఉద్యోగులను ఓసి క్యాటగిరిలో భర్తీ చేయడం జరుగుతుందని వీటికి విద్యార్హతగా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని , కంప్యూటర్ పరిజ్ఞానం టైపింగ్ నాలెడ్జ్ కలిగి ఉండాలని డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగానికి అదనంగా ఎ.ం ఆఫీస్ నందు మూడేళ్ల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు రుసుము, సంబంధిత సిలబస్‌కు ప్రకాశం జిల్లా ఈ కోర్టు వెబ్సైట్ ద్వారా పొందవచ్చునని ఈ నెల జనవరి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు లోపు దరఖాస్తులను రిజిస్టర్ పోస్టు ద్వారా గాని స్పీడ్ పోస్ట్ ద్వారా గాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు వారి కార్యాలయానికి అందే విధంగా పంపాలని సమయం దాటిన అప్లికేషన్లు తిరస్కరించబడతాయని మరియు ఈ నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగానూ ఎటువంటి పక్షపాతానికి తావు లేకుండా జరుగుతుందని మధ్యవర్తులను సంప్రదించవద్దని ఎటువంటి అనైతిక చర్యలకు పాల్పడవద్దని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు.. శంకుస్థాపన చేసిన చంద్రబాబు, పవన్

మలేసియాకు చెందిన పెట్రోనాస్, సింగపూర్‌లోని జీఐసీ, యూఏఈకి చెందిన ఏడీఏఐ వంటి సంస్థల సహకారంతో ప్రాజెక్టును ఏర్పాటుచేస్తున్నారు.కాకినాడలో ఏర్పాటుచేసే గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ ద్వారా ఏటా 1.5 మిలియన్ టన్నుల (ఎంఎంటీపీఏ) గ్రీన్ అమ్మోనియా, 1,950 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్‌ను సంస్థ ఉత్పత్తి చేయనుంది. ఇది దేశంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ అవుతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. 2028 నాటికి 0.5 ఎంఎంటీపీఏ, 2030 నాటికి మరో 1.0 ఎంఎంటీపీఏ గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకునేలా సంస్థ ప్రతిపాదనలు రూపొందించింది. 495 ఎకరాల్లో ప్లాంట్‌ను సంస్థ ఏర్పాటుచేస్తోంది.

## రిపబ్లిక్ డే అలర్ట్..ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు

దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉగ్రనెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

## విమానాలకు అమెరికా హెచ్చరికలు.. మెక్సికోపై ట్రంప్ దాడి కోసమేనా?

ఆ దేశంలో ఉన్న మాదకద్రవ్యాల ముఠాలు, స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భూతల దాడులు చేస్తామంటూ హెచ్చరించారు. లాటిన్ అమెరికాలోని మెక్సికో సహా క్యూబా, కొలంబియా వంటి దేశాలు మాదకద్రవ్యాలను తయారు చేస్తూ అమెరికాలోకి అక్రమంగా సరఫరా చేస్తున్నాయని అగ్రరాజ్య అధ్యక్షుడు ఆరోపించారు. ఈ పద్ధతి మార్చుకోకపోతే వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరుతో ఇటీవల వెనెజువెలాపై మెరుపుదాడులు చేసిన అమెరికా సైన్యం.. ఆ దేశాధినేతగా ఉన్న నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మిగతా లాటిన్ అమెరికా దేశాలకూ ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఈ పరిణామాల వేళ తాజాగా ఎయిర్‌లైన్లకు ఎఫ్‌ఏఏ అడ్వైజరీ నోటీసులు జారీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మెక్సికోపై దాడి చేసేందుకే విమానాలకు ఈ హెచ్చరికలు చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది: నరేంద్ర మోదీ

అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

## పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన... దానికి కుల, రాజకీయ రంగు పులిమారు: మంత్రి కొల్లు రవీంద్ర

కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.


పల్నాడులో చోటుచేసుకున్నది పూర్తిగా వ్యక్తిగత గొడవేనని, దానిని ఆసరాగా చేసుకుని కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ప్రయత్నించడం దురదృష్టకరమని మంత్రి విమర్శించారు. “గత వైసీపీ పాలనలో పల్నాడు ప్రాంతంలో గ్రామాలపై దాడులు, ప్రజలను ఊళ్ల నుంచి తరిమివేయడం, బీసీలు, బలహీన వర్గాలపై జరిగిన అఘాయిత్యాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మాచర్లలో పిన్నెల్లి సోదరుల అరాచకాలు, వారి దౌర్జన్యాలు ఆనాటి హింసకు నిదర్శనం. ఆ దారుణాలన్నీ మర్చిపోయారని వైసీపీ నేతలు అనుకుంటే అది వారి భ్రమే” అని రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో డ్రైవర్ హత్య, డాక్టర్ సుధాకర్ ఘటనల్లో బాధితులకు న్యాయం జరగలేదని, నడిరోడ్డుపై జరిగిన ఆ దుర్మార్గాలను ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని కొల్లు రవీంద్ర తేల్చిచెప్పారు. “చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు. కుట్రలు చేసేవారే చివరికి ఇరుక్కుంటారు. మద్యం స్కామ్‌తో ఇది మరోసారి స్పష్టమైంది” అని అన్నారు. మద్యం విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఏఆర్టీ పేరుతో ప్రజలపై అదనపు భారం మోపారని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో నాణ్యమైన మద్యం, పక్క రాష్ట్రాలతో సమానంగా, కొన్నిచోట్ల ఇంకా తక్కువ ధరలకే అందుబాటులో ఉందని వివరించారు. మైక్రో బ్రూవరీల అనుమతులు కూడా పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, పారదర్శకంగానే ఇస్తున్నామని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాలపై దాడులు, తిరుపతి ఘటనలు, సోషల్ మీడియాలో తప్పుడు వీడియోల ప్రచారం వెనుక వైసీపీ ఉద్దేశపూర్వక కుట్రలు ఉన్నాయని కొల్లు రవీంద్ర ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ద్వారా నిఘా పెంచుతున్నామని, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల విశ్వాసంతో ఏర్పడిన తమ ప్రభుత్వం శాంతి, సౌభ్రాతృత్వాలకే కట్టుబడి ఉందని, హింసా రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

## ఆ పెన్సిల్ గీతలు ఎంత తప్పో నేటితరానికి తెలియాలి 'దేశ విభజన'పై సుధామూర్తి

దేశ విభజన జరగడం తప్పని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. రాజస్థాన్‌లో జరుగుతోన్న జైపుర్ సాహిత్య వేడుకలో సుధామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ విభజనపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.“నీకు చరిత్ర తెలియకపోతే.. భవిష్యత్తును అర్థం చేసుకోలేవు. దేశ విభజన నాటి పరిస్థితులు గుర్తొస్తే.. ఆ పరిణామాల గురించి నేటితరానికి తెలియజేయాలని నేను చాలాసార్లు అనుకున్నా. భారత సంప్రదాయాలు, భాషల గురించి ఏమీ తెలియని ఓ వ్యక్తి పెన్సిల్ (నాటి వైస్రాయ్‌ను ఉద్దేశించి) తీసుకుని గీత గీసి.. ఇవి మీ సరిహద్దులని చెప్పారు. ఆ విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వలస వెళ్లినవారి గురించి ఆలోచిస్తే చాలా బాధగా ఉంటుంది. ఓసారి నేను పాకిస్థాన్‌కు వెళ్లినప్పుడు అక్కడి మ్యూజియంకు వెళ్తే విదేశీయురాలినని ఎక్కువ ఛార్జ్ చేశారు. ఒకప్పుడు అది మన అఖండ భారతంలోని భాగమే కదా.. ఇప్పుడు సరిహద్దుల కారణంగా విదేశమైందన్న ఆలోచన నన్ను చాలా బాధ పెట్టింది” అని సుధామూర్తి గుర్తుచేసుకున్నారు.“ఈ భూమి, మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే రాలేదన్న విషయాన్ని ఇప్పటి పిల్లలకు చెప్పాలనుకుంటున్నా. మన పూర్వీకులు ఎంతో కష్టపడి వాటిని సాధించారు. ఎంతోమంది ఇళ్లను కోల్పోయినా.. సంకల్ప బలంతో వారి జీవితాలను పునర్ నిర్మించుకున్నారు. దేశ విభజన కోసం ఆనాడు తీసుకున్న ఓ తప్పుడు నిర్ణయం ఎన్నోతరాలపై ప్రభావం చూపిస్తోంది” అని సుధామూర్తి వివరించారు. ఈ విషయాలన్నీ యువతరానికి తెలియజేసేందుకు 'ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ ఇయర్‌రింగ్స్' పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. తన మనవరాలు అనౌష్కశర్మను ఆధారంగా చేసుకునే ఈ పుస్తకంలోని ప్రధాన పాత్రను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

# మహిళా కార్మికుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

ఒంగోలు నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్య విభాగం మహిళా కార్మికుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామంటూ సిఐటియు నాయకులు అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు కన్వీనర్ టి మహేష్, జిల్లా నాయకులు జి రమేష్ మాట్లాడుతూ స్థానిక ఒంగోలు కార్పొరేషన్ నందు పారిశుద్ధ్య విభాగంలో మహిళ కార్మికుల పై గజ్జి మరియమ్మ, టి విజయ యూనియన్ నగర కార్యదర్శి స్థానిక సూపర్వైజర్లు కొత్తపల్లి సాయిబాబా అసభ్యమైన పదజాలాలు మాట్లాడుతూ మహిళ పై గట్టిగా అరుస్తూ పైపైకి వచ్చి భౌతిక దాడికి వెళ్ళటం జరిగిందన్నారు. ఈ ఘటన పై స్థానిక పారిశుద్ధ కార్మికులు మాస్టర్ పాయింట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని యూనియన్ నాయకులు టి విజయ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా రాత్రిపూట పోలీసులు ఇంటికి పంపించడం, సోమవారం ఉదయం టి విజయ మాస్టర్ ఆపేయటం పై అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జరిగిన ఘటన పై విచారణ జరపకుండా కొత్తగా వచ్చిన సూపర్వైజర్లకు కూటమి కార్యకర్తలకు అండగా ఉంటూ, మహిళ కార్మికులు, యూనియన్ నగర కార్యదర్శి టి విజయు పై రాజకీయ కక్ష సాధింపులు చేయడం దుర్మార్గ చర్య అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల పై పని భారం, ఒత్తిడి, రాజకీయ కక్ష సాధింపులు పెరిగాయన్నారు. ప్రతి సమస్యను అధికారుల దృష్టికి కార్మికులు ఐక్యం చేసి పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలో యూనియన్ నగర కార్యదర్శి టి విజయ పోరాటాల పైన జీర్ణించుకోలేక కక్ష సాధింపులు తోటే టి విజయ పై మాస్టర్ విధులు ఆపడం అనేది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని విజయ పై పెట్టిన కేసును తీసివేయాలని, విధుల్లోకి వెంటనే తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు కె మోహన్‌రావు, బి సంతోషం, ఆర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కుట్రలో భాగమే పిన్నెల్లిలో దళిత వ్యక్తి హత్య

### ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్

### ఎమ్మెల్యే యరపతినేని పై అసత్య ప్రచారం చేసిన కాసు మహేష్‌రెడ్డి పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

### పల్నాడు జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యేల పై విచారణ చేపట్టి రౌడీ షీట్ ఓపెన్ చేయాలి డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 17)**



గత ప్రభుత్వంలో వైసిపి పార్టీ సొంత కార్యకర్తలను రెచ్చగొట్టి, రౌడీలుగా, క్రిమినల్స్ గా మార్చారని ఏపీ ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్ల లోని తన వ్యక్తిగత కార్యాలయంలో కుమార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులతో పాటు అన్ని వర్గాల వైసీపీ నాయకులను, కార్యకర్తలను క్రిమినల్ చర్యలకు ప్రోత్సహించి అనేక హింస కార్యక్రమాలు వారి చేత చేపించడం జరిగినదని, ఎందుకంటే భవిష్యత్తులో ఎప్పుడైనా వారు వైసిపి పార్టీని వీడే ఆలోచన చేస్తే వారిపై ఉన్న కేసులను చూపి భయపెట్టడానికి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు పెద్ద కుట్రపన్నారన్నారు. దానిలో భాగమే పిన్నెల్లిలో చనిపోయిన శాంసన్ 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అతను చేసిన అరాచకాలు, టిడిపి నాయకులను కార్యకర్తలను భయపెట్టి, వారిపై దాడులు చేసి ఊరు దాటించినా విషయం స్థానిక గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పుడు చనిపోయిన సాంసంగ్ మృతదేహంతో శవ రాజకీయాలు చేయడానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, జిల్లా వర్కింగ్ వైసిపి ప్రెసిడెంట్ గోపిరెడ్డి ,మాజీ మంత్రి విడుదల రజిని పూనుకున్నారని ధ్వజమెత్తారు. పిన్నెల్లి దళిత వ్యక్తి హత్యకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మరియు కూటమీనేతలు కారణం అనడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మా కూటమి నాయకులపై నింద మోపితే పరువు నష్టం పిటిషన్ వేస్తామని హెచ్చరించారు. అందుకే గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని ఉల్లంఘించి సొంత కార్యకర్తలను రౌడీలుగా మార్చిన పల్నాడు జిల్లాలో ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టి, రౌడీ షీటర్లుగా వారిపై కేసు నమోదు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గంలో దళితులైన దోమతోటి విక్రమ్, రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్, దుగ్గిరాల కరుణాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, రేపల్లె రైల్వే స్టేషన్లో దళిత మహిళ నిండు గర్భిణీ పై అత్యాచారం లాంటివి జరిగినప్పుడు ఆనాడు అధికారంలో ఉన్న మీ వైసీపీ నాయకులకు అప్పుడు కనపడలేదా మా దళితులు అని ఘాటుగా విమర్శించారు. దళితుల పేరు పలికే అర్హత జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులకు లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా దళితులు చాలా దూరంగా వారికి ఉండాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుయువత నాయకులు చల్లగుండ్ల అబ్రహం, సాతులూరి యాకోబు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం

## విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జనవరి 17)**

రైతాంగానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం దర్శి నియోజకవర్గంలోని దర్శి, ఉల్లగల్లు, పసుపుగల్లులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, ప్రముఖ వైద్యురాలు గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షణ్ బాబు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దర్శి పట్టణంలో రూ.4.2 కోట్లతో డివిజన్ విద్యుత్ కార్యాలయానికి శంకుస్థాపన చేశామని, దీనిని 6 నెలల్లో పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉల్లగల్లు లో 4.19 కోట్లు తో 33/11 కెవి సబ్ స్టేషన్ కి కూడా శంకుస్థాపన చేశామని, ఇది కూడా 6 నెలల్లో పూర్తి చెయ్యాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఉల్లగల్లులో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అందరితో కలిసి ప్రారంభించడం ఎంతో ఆనందగా ఉందన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి కొనియాడారు.ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకి ఉపయోగపడే ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో 2 రూపాయలకే కిలో బియ్యం , గురుకుల పాఠశాలలు, మహిళలకి ఆస్థిలో సగం హక్కు కల్పించడం, పక్కా ఇల్లు వాటివి ఉన్నాయన్నారు. అదే మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడుతున్నారని ఆయన చెప్పారు. కృష్ణా - గోదావరి అనుసంధానం చేసి గోదావరి నీళ్లను కృష్ణ కి తీసుకువచ్చిన ఒక గొప్ప ముఖ్యమంత్రి దొరకడం మన అదృష్టమన్నారు. గత కూటమి ప్రభుత్వంలో పోలవరం 71 శాతం పూర్తి చేసామని, మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక 84 శాతం పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో రాజధానిని కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రజలు కోరుకున్నట్లుగానే దర్శిని అద్దంకి రెవిన్యూ డివిజన్ లో కలపడం జరిగిందన్నారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో ఉంచామన్నారు. ముఖ్యమంత్రి , ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకున్నారని, నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు వస్తాయన్నారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ దొనకొండలో బిడిఎల్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేలా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, దొనకొండని పారిశ్రామికంగా అబివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత అబివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. 2014-2019 కాలంలో దర్శికి డ్రైవింగ్ స్కూల్ మంజూరు చేస్తే గత ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని, మళ్లీ ఇప్పుడు దాన్ని కూడా పునఃప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, దాని పనులు త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.200 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాల ఆధునీకరణకు నిధులు ఇచ్చిందన్నారు. రూ.100 కోట్లతో కొత్త భవనాలను నిర్మించామన్నారు. బీసీ, ఎస్.టి , మైనారిటీ హాస్టల్స్ కి మరో 200 కోట్లు రూపాయలు నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులకి ఫీజు రీయింబర్స్ రెగ్యులర్ గా చెల్లిస్తున్నామన్నారు. ప్రైవేట్ కాలేజీ లకు కూడా ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, అందులో మండల వ్యవస్థ గొప్పదన్నారు. రైతులకి మేలు చేసేలా కరణం, మునుసూబు వ్యవస్థల్ని రద్దు చేశారన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ను పోటీ స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ద్వారా రూ.5లకే పేదలకి అన్నం పెట్టడం గొప్ప విషయం అని ఆయన వ్యాఖ్యానించారు. ఒంగోలు ఎంపీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దర్శిలో విద్యుత్ డివిజన్ కార్యాలయానికి భూమి పూజ చెయ్యటం శుభ పరిణామమని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అబివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాగా భావించి పని చేస్తుందన్నారు. దర్శి అబివృద్ధి లో తన వంతు సహాయం చేస్తున్నాను అని ఎంపీ చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ గడిచిన 18 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక అబివృద్ధి, సంక్షేమం పథకాలను అమలు చేసిందన్నారు. దర్శి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ఎటువంటి తగాదాలు, గొడవలు, భూ కబ్జాలు లేకుండా ప్రశాంతంగా పరిపాలన సాగుతున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ స్పూర్తితో రాష్ట్ర అభివృద్ధికి అందరూ తమవంతు బాధ్యత నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మట్లాడుతూ దర్శిలో కూటమి ప్రభుత్వ హయాంలో సబ్ స్టేషన్లు, రోడ్లు, కాలువలు, మంచి నీటి ట్యాంకులు వచ్చాయన్నారు. అభివృద్ధిని వికేంద్రీకరించి అధికార యంత్రాంగాన్ని ప్రజలకు చేరువచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అబివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు. ఆర్ధిక ఇబ్బందులు ఉన్నాకూడా చెప్పినవి చెప్పినట్టు చేస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి పనులే దీనికి నిదర్శనం అన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తున్నామన్నారు. వాటితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ప్రారంభించిన అభివృద్ధి పనులను ఆమె ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏపీసిపిడిసిఎల్ ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ పాలగిరి శ్రీనివాసులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# పోతినవారిపాలెంలో నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్ర వర్మ

మార్టూరులో అన్న క్యాంటీన్‌ను సందర్శించనున్న ఎమ్మెల్యే ఏలూరి

అనంతవరంలో రోడ్లు, డ్రైన్లకు మంత్రి గొట్టిపాటితో కలిసి శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే ఏలూరి





**(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 17)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కారంచేడు మండలం పోతిన వారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు పోతినవారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, వేగేశన నరేంద్ర వర్మలతో కలిసి ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చనన్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు (తరువాయి 4లో...)

# జాయింట్ కలెక్టర్‌గా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 17)**

మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పులి శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతం పై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రాంతం జిల్లా కేంద్రం కావడం అభివృద్ధికి సూచిక అన్నారు.






వెలుగొండ ప్రాజెక్టు కూడా త్వరలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. జిల్లా రాకతో పాటు వెలిగొండ కూడా పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి (తరువాయి 4లో...)

# అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 17)**

అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం, మార్టూరు నగరం, సంపత్ నగర్లో చివరి దశకు చేరుకున్న అన్న క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి, కార్మిక వర్గ ప్రజలకు, చిరు ఉద్యోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అతి తక్కువ ధరకే అందించాలనే సంకల్పంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. మార్టూరు నగరం, సంపత్ నగర్‌లోని సర్వే నంబర్ 600/సి లోని 30 సెంట్లు కమ్యూనిటీ స్థలంలో అన్న క్యాంటీన్ కొరకు 5 సెంట్ల స్థలాన్ని కేటాయించి పనులు చేపట్టడమైనదని, పనులు చివరి దశకు



# రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం









## పోతినవారిపాలెంలో నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నారు. తదుపరి అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీల ముగింపు వేడుకల్లో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. అలాగే ఉదయం 10 గంటలకు మార్టూరులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీ నేతలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయా మండలాల పార్టీ నేతలు పిలుపునిచ్చారు.

# అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి





చేరుకున్నాయని ఆయన తెలిపారు. ఈ అన్న క్యాంటీన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా త్వరలో ప్రారంభిస్తారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు పై నగర ప్రజల స్పందనను ఆయన తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పక్కనే ఉన్న పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటుకు మార్టూరు మండలం నాగరాజుపల్లెలో నిర్దేశించిన స్థలమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. నాగరాజు పల్లెలోని సర్వే నెంబర్ 445, 453, 476లోని 85 ఎకరాల అసైన్మెంట్ భూమిని ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించినట్లు ఆ స్థలాన్ని మ్యాప్ ద్వారా మార్టూరు తాహసిల్దారు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ముందుగా నిర్దేశించిన సర్వే నెంబర్ 475లోని 53 ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ స్థల వివరాలను మ్యాప్ ద్వారా తాహాసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. మొదటగా ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించిన ఈ స్థలాన్ని కాకుండా మరొక స్థలాన్ని ప్రతిపాదనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ తహసిల్దార్ని ఆరా తీశారు. ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు మొదటగా నిర్దేశించిన సర్వేనెంబర్ 475, రెండోసారి నిర్దేశించిన సర్వే నెంబర్ 445,453,476 లలో ఏ ప్రదేశంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సాధ్య, సాధ్యం పరిశీలించి నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి, మార్టూరు తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మార్టూరు తాహసిల్దార్ ప్రశాంతి, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 17)

మండలంలోని ఆముదాలపల్లి, అన్నవరం (చింతగుంపల్లి) గ్రామాలలో శనివారం పొదిలి మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబి 2025-26లో సాగులో ఉన్న మినుము, అలసంద, పొగాకు ఇంకా సాగులో ఉన్న ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపి వెంటనే ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. ఆయా గ్రామాల్లో సాగులో ఉన్న కంది పంటను పరిశీలించారు. ప్రస్తుతం కంది కాయ దశలో ఉన్నది ఈ దశలో కాయ ఈగ వలన కందికాయకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నది దీనివలన కాయ లోపల ఉన్నటువంటి గింజలను నష్టపరచడం వలన ఆ కాయలు లొట్టలుగా మారి దిగుబడిని దెబ్బతీసే అవకాశం ఉండును. కావున రైతు సోదరులు ముందు జాగ్రత్త చర్యలుగా ప్రొఫెనోపాస్ అనే మందును ఒక ఎకరానికి 300 మిల్లీలీటర్ చొప్పున పిచికారి చేసిన యెడల ఈ యొక్క కాయ ఈగ ద్వారా జరిగిన నష్టాన్ని ముందు జాగ్రత్తగా నివారించుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్‌గా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ




జిల్లా పరిధిలో గల నలుగురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకొని నూతన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులును మార్కాపురం సబ్ కలెక్టర్ మందాల వెంకట శివరామిరెడ్డి, మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి, జిల్లాలోని పలువురు తహసీల్దారులు ఆయనకు పూల మాలలు, బొకేలు, శాలువాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.






# వీరభద్ర స్వామి ఆలయంలో అపశృతి నందీశ్వరుని విగ్రహం ధ్వంసం

## సంఘటన స్థలానికి పరిశీలించిన పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 17)**

తర్లుపాడు మండలం జగన్నాధపురం సమీపంలోని మంగళకుంట గ్రామ రెవిన్యూ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా ప్రసిద్ధి చెందిన వీరభద్ర స్వామి ఆలయంలోని నందీశ్వరుని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుశ్చర్య వెలుగులోకి రావడంతో స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే పొదిలి సిఐ రాజేష్ కుమార్, ఎస్ఐ బ్రాహ్మనాయుడు, తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అధికారులు ఆలయ పరిసరాలను, ధ్వంసమైన విగ్రహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆలయ పవిత్రతకు భంగం కలిగించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ రాజేష్ కుమార్ తెలిపారు. నిందితులను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు షేక్ షరీఫ్, కాశీశ్వరరెడ్డి, సర్పంచ్, గంట వెంకటరెడ్డి, విఆర్ఏ కిషోర్, స్థానిక నాయకులు తంగిరాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# నేడు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ తారక రామారావు వర్ధంతి

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 17)**

కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం హనుమంతునిపాడు మండల పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు జరుగుతుందని మండల పార్టీ అద్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మహిళాలు టిడిపి కార్యకర్తలు తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. తదుపరి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ అందించబడుతుందన్నారు.

# ఉచితంగా నియమించే న్యాయవాదిని ప్రతి ఖైదీ వినియోగించుకోవాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

జిల్లా జైలులో న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అనే ప్రక్రియ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అవసరం ఉన్న ప్రతి ఖైదీ వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈ నెల 17వ తేదీ జిల్లా జైలును సందర్శించిన న్యాయమూర్తి అక్కడ ఖైదీలకు అందుతున్న వసతి మరియు భోజన సదుపాయాలను తనిఖీ చేశారు అదేవిధంగా ఖైదీలకు చట్టపరంగా అందుతున్న అవకాశాలను వివరించారు. క్షణికావేశంలో తప్పులు చేయటం వల్ల తమ యొక్క అమూల్యమైన జీవితాన్ని వృధా చేసుకోవడమే కాకుండా తమ కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం వలన ఎంతో మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి పి వరుణరెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు రవిశంకర్, వీర రాఘవులు, డిప్యూటీ జైలర్ ఎలమందరావు, డాక్టర్ బ్రహ్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 17)**

క్రికెట్ ఒక్కటే కాదు, ఇతర క్రీడలలోను క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రెడ్డెయ్య మఠం వీధిలో క్రికెట్ గ్రౌండ్లో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపాలిటీ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, యువత అందరిలో సమైక్యతను పెంపొందించి ఏ సమస్యలు వచ్చిన సమిష్టిగా ఎదుర్కోగల ధైర్యాన్నిస్తాయని, ప్రతి ఒక్కరిలో కలుపుగోలు తనం పెంపొందిస్తాయన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన బద్వేలు దీపక్ డ్రైవింగ్ స్కూల్వారికి ప్రథమ బహుమతి రూ.20,116, చాంపియన్ షిప్ కప్, ద్వితీయ బహుమతి ఊరిబిండి జీవన్‌రెడ్డి టీముకు

రూ.10,116లతో పాటు కప్ అందుకున్నారు. విజేతలను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఊరిబిండి జీవన్ రెడ్డి, లక్కినేని చిన్న బాబి, శివలతో పాటు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొన్నారు.







# జనసేన నాయకులను సన్మానించిన ప్రకాశం జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాధవను శనివారం పామూరుకు వచ్చిన ఆయనను జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ తన క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాల పై వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి యూత్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 17)**

మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న శివకృష్ణారెడ్డి సంయుక్త కలెక్టర్‌ని గ్రామస్తులతో పాటు కలిసి గ్రామంలో స్కూలుకు వెళ్ళు పిల్లలు, పెద్దలు బస్టాండుకు వెళ్లే దారిలో అక్రమ నిర్మాణం చేయడం పైన ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రామస్తులందరూ బస్టాండుకు, చెరువుకు వెళ్లే రస్తానందు కాలంగి సత్యనారాయణ అను గ్రామస్తుడు కాలిబాట కలిగిన రస్తా, గ్రామంలోని వర్షపు నీరు వెళ్ళు దోనులు పూడ్చివేసి ఇష్టానుసారంగా గ్రామ తీర్మానం లేకుండా అక్రమంగా మినీ గోకులం నిర్మాణం చేయుటం, గ్రామస్తులు వెళ్లే బాటలో దుకాణం ఏర్పాటు చేసి గ్రామంలో వివాదాలు చెలరేగేలాగా ప్రవర్తిస్తున్నాడన్నారు. అంతేగాక నకిలీ పత్రాలు ఏర్పాటు చేసి, ఎటువంటి అనుమతి లేకుండానే మినీ గోకులం ఏర్పాటు చేయడంతో అధికారులు విస్మయం చెందారు. దీని పై సంయుక్త కలెక్టర్‌కి గ్రామస్తులందరూ ఫిర్యాదు చేయగా అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బహుమతుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

కాపు రాక్స్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గోపాలపురం గ్రామంలో జరిగిన సాంస్కృతి కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు జిల్లా ఎంపిటిసి ల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు రాక్స్ ప్రతినిధులు గాడి మాధవ, గాడి మహేంద్ర, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నుంచి రక్షణకు మలాథియాన్ మందు పిచికారి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 17)
మండలంలోని చిన్నగంజాం ప్రాధమిక వైద్యశాల పరిధిలోని కస్తూర్బా స్కూలు,బిసి గర్ల్స్ హాస్టల్ నందు సబ్ యూనిట్ ఆఫీసర్ పి శ్రీనివాసరావు, చీరాల సబ్ యూనిట్ ఆఫీసర్ రవి బాబు ఆద్వర్యంలో శనివారం మలాథియాన్ ముందును హాస్టల్ రూమ్‌లకు పిచికారి చేసారు. ప్రస్తుత దోమల సీజన్ దృష్ట్యా హాస్టల్ విద్యార్ధులకు దోమల నివారణ నిమిత్తం ముందోస్తు చర్యగా మలాథియాన్ మందును పిచికారి చేయటం వలన దోమలు తో ఏర్పడు వ్యాధులను డెంగు,మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు, వ్యాధులు రాకుండా ముందుస్తుగా చర్యలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి శ్రీనివాసరావు, చీరాల సబ్ యూనిట్ ఆఫీసర్ రవి బాబు, పిహెచ్‌సి హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మురళి, హాస్టల్ స్టాప్ పాల్గొన్నారు.

## రికార్డు రూమును సందర్శించిన డిఆర్ఓ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)
శనివారం జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు ఒంగోలు కలెక్టరేట్‌లోని రికార్డు రూమును సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకాశం జిల్లా నుండి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, మార్కాపురం జిల్లాకు సంబంధించిన రికార్డులను సదరు జిల్లాకు పంపుటలో భాగంగా రికార్డుల విభజన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత సెక్షన్ అధికారులతో కలసి పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట కలెక్టరేట్ ఎఓ టి రవి, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక యువకుని పై దాడులు చేయుటం దారుణం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 17)
పామూరు మండలం బొట్ల గూడూరు వద్ద రజక యువకుని ఆటో బైక్ తగిలినదని కమ్మ కులానికి చెందిన అగ్రకుల దురహంకారులు రజక యువకుడిని స్తంభానికి కట్టివేసి సుమారు నాలుగు గంటలు పాటు రకరకాలుగా దాడులు చేయటం దారుణమని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలంలో కూడా ఇంత రాక్షసంగా స్తంభానికి కట్టేసి బీరు బాటిల్, మరికొన్ని ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేయటం దారుణమన్నారు. ముద్దాయిల పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఓ పక్క బీసీ రక్షణ చట్టం అంటూనే మరో పక్క బీసీల పై ఇంత రాక్షస మైనటువంటి దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ కూడా ఈ సంఘటన పై స్పందిస్తూ ఉద్యమ కార్యచరణ ప్రకటించాలని శ్రీనివాసులు కోరారు.

# కన్నుల పండువగా ముగిసిన పుష్య మాసం పూజా కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 17)
మండలంలోని వల్లేరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పుష్య మాసం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు శనివారంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. పుష్య మాసం ప్రారంభంతో నాలుగో చివరి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ జనవరి 24, 2026 నుంచి మాఘ మాసం ప్రారంభమవుతుందని తెలిపారు. మాఘ మాసంలో స్వామివారికి విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలతో పాటు పలు నదుల గంగాజలాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మాఘ మాసంలో స్వామివారి అభిషేకం, పూజల్లో పాల్గొనడం ద్వారా యమగండం, వాహన గండం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, సర్పదోషాలు, రాహు కేతు దోషాలు తొలగిపోతాయని తెలిపారు. అలాగే దాంపత్య సమస్యలు, సంతాన సమస్యలు నివారించి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయని పేర్కొన్నారు. కావున భక్తులందరూ మాఘ మాసంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభిషేకం, పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వాదంతో పాటు గంధం, రక్ష స్వీకరించాలని అర్చకులు కోరారు. అనంతరం స్వామివారిని దర్శించేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన నల్లపోతుల మురళీకృష్ణ నాయుడు, మంజుల దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ అన్నదాన కైంకర్యాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవాని సెంటర్‌లో ప్రజలతో ఆత్మీయ సంభాషణలో మంత్రులు డోలా, గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 17)
దర్శి నియోజకవర్గ పర్యటన సందర్భంగా అద్దంకి భవాని సెంటర్‌లో ప్రజలతో ఆత్మీయ సంభాషణ నిర్వహించారు. దర్శి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో అద్దంకి భవాని సెంటర్‌లోని ఓ టీ షాప్ వద్ద కొద్దిసేపు ఆగిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్థానికులతో కలిసి టీ తాగుతూ క్షేమసమాచారాలు తెలుసుకుని, ప్రాంతీయ అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే సమర్ధవంతమైన, స్పందనాత్మక పాలనకు మూలాధారమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 17)
పొదిలి ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివరంతో ముగిసింది. పది రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో మొదటి బహుమతి చీదీ లెవెన్స్ విజయం సాధించింది మొదటి బహుమతి రూ.30,116 టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్ (పండు) చేతుల మీదగా అందుకున్నారు. లెవెన్స్‌కు రెండవ బహుమతి రూ.20,116 పొదిలి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా చేతుల మీదగ అందుకున్నారు. మూడవ బహుమతి ఫైటర్ లెవెన్స్ కు రూ.10,116 మాజీ పొదిలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి చేతుల మీదగ అందుకున్నారు. వీరు ముగ్గురు సదరు బహుమతుల దాతలుగా వ్యవహరించారు. ఫైనల్ మ్యాచ్‌లో రాణించిన (మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్) నజీర్‌కి రూ.1,116 మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి చేతుల మీదగ అందించారు. క్రికెట్ పోటీలో మొదటి మ్యాచ్ నుండి చివరి మ్యాచ్ వరకు రాణించిన (మ్యాన్ ఆఫ్ ది సిరీస్) నారాయణ స్వామికి రూ.2,116 మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రౌండ్ మెయింటినెన్స్ కి డాక్టర్ స్వర్ణ గీత కుమారుడు స్వర్ణ ప్రీతం తన వంతు ఆర్థిక సహాయం అందించారు. టెంట్ హౌస్ మెయింటెనెన్స్ కి పొదిలి పట్టణ ముస్లిం మైనార్టి నాయకులు షేక్ మౌలాలి, వాకా వెంకట్‌రెడ్డి తనవంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముల్లా రబ్బానీ, వరకుంట్ల నిరంజన్, టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ ఇండియా క్యాంప్‌కు అర్హత సాధించిన సెపక్‌తక్రా క్రీడాకారిణి మధులత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)
ప్రకాశం జిల్లాకు చెందిన సెపక్‌తక్రా క్రీడాకారిణి మధులత జూనియర్ ఇండియా క్యాంప్‌కు అర్హత సాధించింది. జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం పగవారులో నిర్వహించిన 29వ జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలలో మధులత అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ ప్రతిభకు గుర్తింపుగా జనవరి 16 నుంచి ఫిబ్రవరి 8 వరకు థాయిలాండ్‌లో జరగనున్న జూనియర్ ఇండియా క్యాంప్‌కు ఆమెను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మధులతను ప్రకాశం జిల్లా అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణసాయి, ప్రెసిడెంట్ యనమల సురేష్, కార్యదర్శి డి రవి ప్రసాద్, ట్రెజరర్ నూగుల మధు, శిక్షణ ఇచ్చిన కోచ్ బి శ్రీనివాసులు అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సెపక్‌తక్రా అసోసియేషన్ సెక్రటరీ, ఇండియన్ సెపక్‌తక్రా ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన జి శ్రీనివాసులకి కృతజ్ఞతలు తెలియజేశారు. మధులత భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని క్రీడా వర్గాలు ఆకాంక్షించాయి.

# గ్రామస్థాయి నుంచే పార్టీ పటిష్టతకు అడుగులు వేయాలి





## చెన్నారెడ్డిపల్లిలో వైసిపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 17)**

గ్రామస్థాయి నుంచే పార్టీ పటిష్టతకు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆంజనేయ స్వామి కల్యాణ మండపంలో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధైర్యపడవద్దని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయి నుంచే పార్టీని తిరిగి బలోపేతం చేసే దిశగా అందరూ ఐకమత్యంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక సమస్యలపై కార్యకర్తలతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మిసుబ్బారెడ్డి, జడ్పిటిసి వెన్నా ఇందిరా, కందుల తిరుపాలు, వైసిపీ పార్టీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ కుందురు సుబ్బులు, ఎంపీటీసి పొట్లపాటి వెంకటయ్య, చెన్నారెడ్డిపల్లి నాయకులు కుందురు సత్యనారాయణరెడ్డి, అరికట్ల వెంకట నారాయణరెడ్డి, కుందురు శ్రీకాంత్‌రెడ్డి, చెన్నారెడ్డిపల్లి గ్రామ వైసిపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అక్షర ఆంధ్ర- ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 17)**

అక్షర ఆంధ్ర- ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఎంపీడీవోలు, ఎంఈఓలతో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు మార్చినాటికి 51,786 మంది వయోజనులకు అక్షరాభ్యాసం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు.



ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ 7,651 పెండింగ్ లో ఉందని, తక్షణమే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం పథకం కింద 650 మందికి సాంకేతిక సమస్యలతో నగదు అందలేదని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో 685 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలకు ఎందుకు వెళ్లడం లేదో విచారణ జరపాలని ఆదేశించారు. ఈ అంశంపై అధికారులలో నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఎంపిక చేసిన కుటుంబాల సర్వే వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు కచ్చితంగా ఉండాలన్నారు. వివిధ రకాల పన్నుల రూపంలో వచ్చిన నగదను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ రద్దు చేస్తామన్నారు. కలెక్టర్ ద్వారా అనుమతి ఉన్న వారికి మాత్రమే డిప్యూటేషన్ లు ఉంటాయని, మిగిలినవన్నీ రద్దుచేసి వారి స్థానంలో పనిచేయాలన్నారు. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని తెలిపారు. ఆ సమయంలో గైర్హాజరు ఉంటే వారిపై తక్షణమే చర్యలు ఉంటాయని సూచించారు. ఈ సమావేశంలో వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ మధుసూదన్‌రావు, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహ ప్రారంభోత్సవం, వర్థంతి సభ నిర్వహణపై సమీక్షించిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా ఆధునికరించిన ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభోత్సవం, వర్థంతి సభ నిర్వహణ ఏర్పాట్లు పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఆదివారం ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా అద్దంకి బస్ స్టాండ్ నందు ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభోత్సవం, వర్థంతి ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా కార్యక్రమం నిర్యహించాలని సూచించారు. పార్టీ కార్యాలయం నందు జరుగుతున్న ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్ని కమిటీల వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వర్థంతి కమిటీ, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటారి నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి బోడపాటి వెంకట్, టిఎన్టియుసి నాయకులు గోగినేని రామారావు, సీనియర్ నాయకులు వై వి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, గుర్రాల రాజు విమల్, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ వర్ధంతి స్మారక జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత





## పోటీలో గెలుపొందిన వారికి లక్ష రూపాయల మొదటి బహుమతి అందజేసిన ఎమ్మెల్యే విజయకుమార్

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 17)**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 17వ తేదీన ముగిసింది. ఫైనల్లో ఎంవైసీసీ మరియు బిడియం టీం తలపడగా ఎంవైసీసీ విజేతగా నిలిచి మొదటి బహుమతి కైవసం చేసుకుంది. రెండో బహుమతి బిడియం టీం దక్కించుకుంది. టోర్నమెంటు విజేతలకు బహుమతులు అందజేసేందుకు ముఖ్య అతిథిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఒక చక్కటి టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఇది ఒక చక్కని వేదికని, ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసిన ప్రవాస ఆంధ్రులు యడ్లపల్లి శ్రీనివాస్, ఈర్ల వంశీ, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ బ్రహ్మం, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, యడ్లపల్లి సురేష్, గొల్లపూడి కోటేశ్వరరావు (చౌదరి), గొల్లపూడి తిరుమల, గొల్లపూడి సుమంత్ మరియు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరపాలని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనం రాజేశ్వరి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొట్టిపాటిరాఘవరావు,యడ్లపల్లి పిచ్చి వీరయ్య,కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు,గొల్లపూడి కోటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుడిపూడి అనిల్ ,పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, ముత్యాల సురేష్ ఇంకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తెలుగు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

















## 23న మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ బి సురేషబాబు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 17)**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనవరి 23వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో బి సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాదేశిక సభ్యులందరూ, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, గౌరవ ప్రత్యేక ఆహ్వానితులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన నివేదికతో హాజరు కావాలని ఆయన కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశమునకు 3 రోజులు ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు అందజేయాల్సిందిగా కోరారు. ఆయా శాఖ అధికారులు తప్పనిసరిగా మండల సర్వసభ్య సమావేశమునకు హాజరు కావాలన్నారు.

## బ్రైడల్ జ్యువెలరీ షో

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ "బ్రైడల్ జ్యువెలరీ షో" ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఒంగోలు షోరూంలో ప్రారంభించారు. ఈ బ్రైడల్ జ్యువెలరీ షో ఈ నెల 17 నుండి 24 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం, తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు, ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్ళూ, నేటి వధువు కోసం మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది. తన వివాహం

తనకెప్పటికీ సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతేగాక మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్, వజ్రాభరణాల బ్రాండ్ మైన్, అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటు చేసుకున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో మల్‌బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేకమైన ఆఫర్ సైతం అందిస్తోందన్నారు. ప్రతి వజ్రాభరణం యొక్క వజ్రం విలువపై 30% వరకు తగ్గింపు ఈ ఆఫర్ 26 జనవరి 2026 తేదీ వరకు మాత్రమే, నియమ, నిబంధనలు వర్తిస్తాయన్నారు.




## 19వ తేదీ నుంచి ఉచిత పశు వైద్య శిబిరం

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 17)**

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించబడుతుందని పశు వైద్యాధికారులు శివరామకృష్ణ, కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు, దూడలకు, మేకలకు గొర్రెలకు, గేదలకు ఉచితంగా నట్ట నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పశువులకు పశు బీమా కూడా నమోదు చేయటం జరుగుతుందని అన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com